విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

తల్లి పాలు ముద్దు..డబ్బా పాలు వద్దు..

- తల్లి పాలలో కమ్మదనం, ఆరోగ్యం - శిశువుకి, తల్లికి ఎంతో మేలు
- బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలు బిడ్డకు ఇవ్వాలి - ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: బిడ్డ కు తల్లి పాలు వలన ఎంతో ఉపయోగం ఉంటుంది.తల్లి బిడ్డ ఇద్దరికి ఉపయోగమే బిడ్డ పుట్టిన గంట లోపే తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలి.ఈ పాలు బిడ్డకు తొలి ఆహారం. బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లి పాలే ముఖ్యం. ఈ విషయం లో చాలా మంది తల్లులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఫలితంగా పిల్లలు రక్త హీనత ఇతర వ్యాదులతో బాధ పడుతున్నారు.ఆధునిక సమాజం లో చాలా మంది బిడ్డకు పాలు ఇవ్వడం లేదు.కొంత మంది తల్లులు శారీరక సౌదర్యం తగ్గుతుందనే అపోహ చాలా మందిలో నేటికి వుంది.దీనిపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఆగస్టు 1 నుండి 7వ తేది వరకు తల్లి పాల వారోత్సవాలు వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తుంది.తల్లి పాలు శిశువుల ఆరోగ్యం పై చాలా ప్రభావం చూపుతుంది.ఈ విషయాన్నీ తెలుసుకోకుండా చాలా మంది తల్లులు బిడ్డకు డబ్బా పాలపై మోజు పెంచుతున్నారు.పుట్టిన బిడ్డకు గంట లోపే కచ్చితంగా తల్లి పాలు ఇవ్వాలి. అలా పాలు ఇచ్చి నందు వల్ల బిడ్డ ఆరోగ్యానికి ఎదుగుదలకు ఎంతోశ్రేయస్కరమని డాక్టర్లు చెబుతున్నారు. బిడ్డ పుట్టిన తరువాత తొలి ఆహారంగా తల్లి పాలను ఇవ్వాలని డాక్టర్లు సూచిస్తున్నారు.బిడ్డ కు తల్లి ఎక్కువ సార్లు పాలు ఇవ్వాలి.రాత్రి వేళల్లో కూడా పాలు ఇస్తూనే ఉండాలి.3 నెలల వరకు ప్రతి 3 గంటలకు ఒకసారి పాలు ఇస్తూనే ఉండాలి.తల్లి కాన్పు అయిన తరువాత 3 నుంచి 6 నెలల వరకు ఐరన్,కాల్షియం వంటి మందులను వాడుతూ ఉండాలి. బిడ్డకు ఎక్కువ సార్లు పాలు ఇవ్వడం వలన బిడ్డకు మాంస కృత్తులు, కొవ్వు పదార్ధం రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి తల్లి పాల విశిష్టతను ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సిన అవసరం వుంది.నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆ తరువాత పాలు ఇవ్వటం లో నిర్లక్ష్యం చేయకూడదని వైద్యలు అంటున్నారు.తల్లి పాలు వినియోగం వల్ల బిడ్డకు ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు.

పారిశుధ్య సేవలకు సలాం..!

- దర్గా ప్రాంగణంలో అడుగడుగునా స్వచ్ఛభారత్
- నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షించిన కలెక్టర్, కమిషనర్, జేసీ
- అహర్నిశలు శ్రమించిన నగరపాలక సంస్థ కార్మికులు
- మూడు షిఫ్టుల్లో 4908 మంది పారిశుధ్య సిబ్బంది సేవ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు బారాషహీ దర్గాలో ఐదు రోజుల పాటు జరిగిన రొట్టెల పండుగలో నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికుల కష్టానికి ప్రతి ఒక్కరూ సలాం కొట్టాల్సిందే. దర్గా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి పరిశుభ్రతకు పెద్దపీట వేశారు. అడుగడుగునా స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులు అహర్నిశలు శ్రమించి లక్షలాది మంది భక్తులకు ఏ చిన్నపాటి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో భాగస్వామ్యు లయ్యారు. విధి నిర్వహణలో 4908 మంది కార్మికులు పారిశుధ్య విభాగానికి ఇన్‌చార్జిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి వెంకటరమణ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజిం చగా 4908 మంది పారిశుధ్య పనులకు మూడు షిఫ్ట్ లలో పని చేశారు. దర్గా లో ఏ రోడ్డు చూసినా పరిశుభ్రంగా కనిపించాయి. వంద లాది మంది పార్కింగ్ స్థలాల్లో విధులు నిర్వహించారు. దర్గా ఆవరణములో ఎప్పటికప్పుడు చెత్త తొలగించడానికి 18 వాహనాలు నిరంతరం పనిచేశాయి. మరుగుదొడ్ల వద్ద ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా తరలించారు. స్నానపు గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఘాట్ పరిసర ప్రాంతాలను అనునిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ చల్లుతూ పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు చురుగ్గా పనిచేశారు. దర్గాకు విచ్చేసిన వివిధ ప్రాంతాల భక్తులు పారిశుధ్య కార్మికుల శ్రమకు సలాం చేశారు. రొట్టెల పండుగలో పారిశుధ్యం పై కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, ప్రతిరోజూ దర్గా పరిసరాలను పరిశీలిస్తూ పారిశుధ్యం, ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేయడం సత్ఫలితాలు ఇచ్చింది. ఏదో మొక్కు బడిగా కాకుండా ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలించి, భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేశారు. పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సంపత్, టౌన్ ప్లానింగ్ అధికారి దేవికా రాణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది భక్తులకు మెరుగైన సేవలు అందిం చేందుకు ఎంతో కృషి చేశారు.

టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో అన్ని రకాల సైన్ బోర్డులు ఏర్పాటు, దర్గా వద్ద అంతర్గత ఏర్పాట్లు, రూట్ మ్యాప్ లు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా దర్గా లో వివిధ మార్గాలకు చేరుకున్నారు. గతంలో దర్గాకు వచ్చిన భక్తులు ఈసారి అధికారులు చేసిన ఏర్పాట్ల పట్ల, పారిశుధ్య సేవల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.

ఏర్పాట్లు అన్ని బాగున్నాయి..

మాది బెంగళూరు. మేము ప్రతిఏటా రొట్టెల పండుగకు వస్తున్నాం. మా కోరికలు నెర వేరాయి. గతంలో బాత్‌రూం వసతి లేక చాలా ఇబ్బందులు పడ్డాం. ఈసారి స్నానాలకు, మరుగుదొడ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బాగా ఏర్పాట్లు చేశారు. పరిశుభ్రంగా కూడా ఉన్నాయి.
- ఆయేషా భాను, బెంగళూరు.

వసతులన్నీ బాగున్నాయి..

మేము విశాఖపట్నం నుంచి గత ఆరు సంవత్సరాలుగా దర్గాకు వస్తున్నాము. సుమారు 20 మంది వరకు వచ్చాము. ఈసారి అన్ని వసతులు కల్పించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ దర్గా అంతా పరిశుభ్రంగా ఉంది. దర్శన ఏర్పాట్లు, భోజన, వసతి సౌకర్యాలు బాగున్నాయి.
- ఎస్.కె. అమీనా బీబీ, విశాఖపట్నం.

పారిశుధ్యంను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు మండలం జిల్లెల్లమూడి గ్రామాన్ని స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన్ జగనన్న స్వ చ్ఛ సంకల్పం భా గం గా కేంద్ర ప్రభు త్వం టీమ్ వారు జిల్ల లమూడి గ్రామా న్ని ఇంటింటికి తిరిగి పారిశుద్యం, సైడ్ కా లువలు, బాత్ రూమ్స్,గ్రే వాటర్, అండర్ డ్రైనేజీ, నీటి కుళా యిలు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ , అంగన్‌వాడీ కేంద్రం, రహదారులు, చెత్త నుండి సంపద కేంద్రం, వీధిలైట్లు నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆఫీస్ నెల్లూరు వారు శ్రీనివాస్, కేంద్ర తనిఖీ బృందం, జిల్లలు మూడి గ్రామ సెక్రెటరీ, మహిళా పోలీసు వాలంటీర్స్, గ్రామ పెద్దలు, స్వచ్ఛభారత్ గ్రామీణ మండల కోఆర్డినేటర్ మెడ బలిమి రమణయ్య పాల్గొన్నారు.

విఆర్ఓపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- సబ్ కలెక్టర్ కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రైతు పొలాన్ని రీ సర్వేలో రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి కొంత డబ్బు ను లంతంగా తీసు కున్న వలేటి వారిపాలెం మండలం శామీర్ పాలెం గ్రామ రెవెన్యూ అధికారి టీ మల్లేశ్వరి పై క్రిమినల్ కేసు నమోదు చేయా లని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యుడు షేక్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కందుకూరు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిం చారు. సోషల్ యాక్టివిటీస్ లో చురుగ్గా పనిచేస్తున్న తాను వీఆర్వో టీ మల్లేశ్వరి ఒక రైతు పొలాన్ని రీ సర్వేలో రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి ఫోన్ పే ద్వారా 13,500 లు, స్వతహాగా చేతి ద్వారా 20000 రూపాయలు లంచంగా తీసుకున్నారని ఆయన తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. లంచం తీసుకున్న తర్వాతనే రెవెన్యూ రికార్డులు ఆమె పేరు నమోదు చేసిందని బాధిత రైతు తన వద్ద గోడు వెళ్ళబోసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కట్టే పన్నులు, టాక్స్ ల రూపంలో ప్రభుత్వం దగ్గర వేలాది రూపాయలు జీతం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగి అయిన మల్లేశ్వరి ప్రజాసేవకురాలనే మాట మరచి రైతులను పీడించి వారి దగ్గర లంచం తీసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రైతు వద్ద లంచం తీసుకున్న మల్లేశ్వరి సమగ్ర విచారణ జరిపించి ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని హుస్సేన్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అమాయక రైతులను రక్షించాలని కోరారు.

మహిళల్లో క్యాన్సర్ వ్యాప్తి పై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజ్యసభలో బీద మస్తాన్ రావు మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిని ప్రశ్నిస్తూ గత మూడు సంవత్సరాలలో మహిళల్లో నివేదించిన క్యాన్సరు కేసుల అంచనా మహిళల్లో క్యాన్సర్ కేసుల పెరుగుదల నిర్ధారించడానికి, వాటి కారణాలను తెలుసుకొనేందుకు అధ్యయనం నిర్వహిస్తున్నారా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే, దానికి గల కారణాలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు క్యాన్సర్ చికిత్సను తక్కువ ఖర్చుతో చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలుపాలని ప్రశ్నించారు. స్పందించిన కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ రాష్ట్ర మంత్రిప్రొఫెసర్ సత్యపాల్ సింగ్ బాఘెల్ సమాధానం ఇస్తూ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ - నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మేటిక్స్ అండ్ రీసెర్చ్ నేషనల్ క్యాన్సర్ రిజిస్ట్రీ ప్రోగ్రామ్ ప్రకారంగత మూడేళ్లలో (2020-2022) మహిళల్లో క్యాన్సర్ కేసులు నమోదైన వివరాలు తెలిపారు. భారతదేశంలో స్త్రీలలో అంచనా వేయబడిన క్యాన్సర్ కేసులు 2020లో 7.12 లక్షల స్త్రీలు, 2021లో 7.30 లక్షల స్త్రీలు, 2022లో 7.49 లక్షల స్త్రీలు వున్నారన్నారు. క్యాన్సర్ అనేది బహుళ కారకాల వ్యాధి అని, వృద్ధాప్య జనాభా,నిశ్చల జీవనశైలి, పొగాకు ఉత్పత్తుల వాడకం, మద్యం, అనారోగ్యకరమైన ఆహారం, వాయు కాలుష్యం మొదలగు కారకాలు క్యాన్సర్ వ్యాధికి దోహదపడుతున్నాయని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, భారత ప్రభుత్వం ద్వారా రాష్ట్రాలకు యూనియన్ టెరిటరీలకు జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ద్వారా రాష్ట్రాలు యూనియన్ల నుండి అందిన ప్రతిపాదనల ప్రకారం, నిధుల అందుబాటు ఆధారంగా, సాంకేతిక, ఆర్థిక సహాయం క్యాన్సర్ నివారణకు అందిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్‌లో అంతర్భాగం అని, ఈ కార్యక్రమం ద్వారామౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, మానవ వనరుల అభివృద్ధి, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, క్యాన్సరు నివారణ మీద అవగాహన పెంచుకొనుట, ముందస్తుగా క్యాన్సర్ రోగనిర్ధారణ, నిర్వహణ , ఆరోగ్య పరిరక్షణకు తగిన స్థాయి ఆసుపత్రులకు రెఫరల్ చేసి క్యాన్సర్ నివారణ మీద దృష్టి పెడుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఎన్‌పి -ఎన్‌సిడి కింద 724 జిల్లా ఎన్‌సిడి క్లినిక్‌లు, 210 జిల్లా కార్డియాక్ కేర్ యూనిట్లు, 326 జిల్లా డే కేర్ సెంటర్లు , 6110 కమ్యూనిటీ హెల్త్ సెంటం, ఎన్‌సిడి క్లినిక్‌లు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. క్యాన్సర్ తృతీయ సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తృతీయ క్యాన్సర్ కేర్ సెంటర్లలో సౌకర్యాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నదని, ఈ పథకం కింద 19 రాష్ట్ర క్యాన్సర్‌సంస్థలు 20 తృతీయ క్యాన్సర్ సంరక్షణ కేంద్రాలు ఆమోదించబడ్డాయని, ఇప్పటివరకు పదిహేడు పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రధాన్ మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన ద్వారా కొత్త గా ఏర్పాటుచేసిన ఏఐఐఎంఎస్ అప్‌గ్రేడ్ చేయబడిన 13 ప్రభుత్వ వైద్య కళాశాలలు, సంస్థలలో ఆంకాలజీ డిపార్ట్మెంట్లలో వివిధ అంశాలపై దృష్టి కేంద్రీకరించబడిందని చెప్పారు.

పోలవరంను మరిచిపోయిన అంబటి రాంబాబు: జనసేన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రజలు ఓట్లు వేసి 151 సీట్లు ఇచ్చి వైసిపి ప్రభుత్వం ఏదో చేస్తుంది అనుకుంటే చేస్తున్న పనుల అటు ప్రతిపక్షాల్లో ఉన్న ఆస్తులని ధ్వంసం చేయడం స్టార్ట్ చేసి నోరు అదునుగా అహంకారంతో మాట్లాడే వాళ్ళకి పదవులు ఇచ్చి చేస్తున్న ఈ దుష్ట సంఘటనలు జగన్మోహన్ రెడ్డి కి మంచిది కాదని ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్న ఏ ప్రతి ఒక్క నాయకుడినైనా సరే తాము అడుగుతున్నది ఒకటే 'మీకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది సినిమాల గురించి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడానికి కాదని, కొంచమైనా సిగ్గు ఉండాలని జలవనుల శాఖ మంత్రి కి కొంచెం అన్న సిగ్గు ఉందా లేదా?' అని జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దోర స్వామి నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఒకవైపు వరదలతో పైన ఎదవ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరుని కృష్ణా నది గుండా 70 శాతం పైన సముద్రంలో కలిసిపోతుంటే పో లవరం పనులు ఎంతవరకు వచ్చాయో? అనేది ఒక నివేదిక లేకపోగా కేవలం మంత్రిత్వ శాఖలను పేర్లకే వదిలేసి ఈరోజు పవన్ కళ్యాణ్ గారి గురించి ప్రెస్ మీట్ పెట్టి మరి మాట్లాడుతుంటే పవన్ కళ్యాణ్ గారి గురించి వీళ్లు ఎంత భయపడుతున్నారో అర్థమవుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నాడని నిరూపించగలిగే దమ్ము ఉందా? లేనప్పుడు వీరు అందరూ క్షమాపణ చెప్పాలని కోరారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ గురించి చేసే వ్యాఖ్యలు మంచి పద్ధతి కాదని మార్చుకోకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.

పెద్దఅన్నలూరులో కాకర్ల వైద్య సేవలు

విశాలాంధ్ర - నెల్లూరు: కాకర్ల సంజీవని ఆరోగ్య రథం సేవలు కలిగిరి మండలం లోని పెద్దన్నలూరు గ్రామంలో 70వ రోజు రామాలయం వద్ద గ్రామంలో అనారోగ్య సమస్యలతో ఉన్న గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 160 మంది గ్రామస్థులు డాక్టరును వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. 110మంది కంటి చూపు ప్రథమ చికిత్స అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 95 వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా 655 మంది ఆకలి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దబ్బుగుంట మాలకొండయ్య (బుజ్జయ్య), ప్రసాద్,డి మస్తాన్ బాబు, డి అశోక్, ప్రసాద్, యశ్వంత్, హజరత్ అయ్యా, తిరుపాల్, అనిల్ బాబు, మస్తాన్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'మహాశక్తి శక్తి' ప్రారంభం

విశాలాంధ్ర -ఉదయగిరి: టిడిపి మహిళల కోసం రూపొందించిన మహా శక్తి కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ స్థానిక బస్టాండ్ సెంటర్లో మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహా నాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారన్నారు. మహిళ సాధికార కోసం కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ఒక సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మేని మేనిఫెస్టోలో ప్రకటించడంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తపరిచారని తెలిపారు. తల్లికి వందనం అనే కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు పాఠశాలకు పంపిస్తే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేలు చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తారన్నారు. బస్సుల్లో జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఆడబిడ్డ నీతి ద్వారా 18 ఏళ్ళ నిండున ప్రతి ఆడబిడ్డకు 15 వందలు వారి ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుకి మహిళా లోకం మద్దతు తెలిపి టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ, మాజీ జడ్పిటిసి కలివల జ్యోతి, మండల మహిళా అధ్యక్షురాలు అక్కమ్మ, అరుణమ్మ పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్‌బిఐబ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-నెల్లూరుటౌన్: మానవ శరీరంలోనే అత్యంత పటిష్ట మైన, ముఖ్యమైన దంతాలను సంరక్షించుకొనేందుకు ప్రతి ఒక్కరు తరచూ దంత పరీక్షలు చేయించు కోవాలని కలెక్టర్ కార్యా లయం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు జి.సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళ వారం స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన ఉచిత దంత వైద్యశిబిరంలో ముఖ్య అతిథిగా మేనేజర్ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు దంతాల గురించి తీసుకొన్నంత శ్రద్ధ దంతాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పంటి సమస్య ఉన్నట్లు తెలిసిన వెంటనే డెంటల్ హాస్పిటల్ కు దంత వైద్యుని సంప్రదించి సమస్యను చెప్పినట్లయితే చిన్న పాటి చికిత్సలతో వైద్యుని సలహాతో సరిచేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మన దేశ ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించని కారణంగా దంత సమస్యలు తీవ్రం అవుతున్నాయని అన్నారు. స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాలు నిర్వహించి ప్రజలను జాగృతి చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని దంత వైద్యులు ఇచ్చే సలహాలను పాటించినట్లయితే ఎక్కువకాలం దంతాలు మన్నికగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్మైల్ సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ కాస్మెటిక్ డెంటల్ సర్జన్ జి.భవాని మాట్లాడుతూ మానవని దంతాలకు 200 సంవత్సరాలు ఆయువు ఉంటుందని అయితే మనిషి ఆయుష్ గరిష్టంగా 100 సంవత్సరాలు అయినప్పటికీ దంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల 50 సంవత్సరాల లోపే కొందరికి దంతా లు దెబ్బతినడం, ఊడిపోవడం, పుచ్చి పోవడం తదితర సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రస్తుతం అత్యధిక దంత వైద్యం అందుబాటులో ఉందని ప్రమాదవశాత్తు దంతాలు విరిగి పోతే రూట్ కెనాల్ ద్వారా దంతాలను సరిచేసుకునే అవకాశం ఉందని అలాగే పూర్తిస్థాయిలో పళ్ళు ఊడిపోయిన సహజ పళ్లకు దీటుగా కొత్త పళ్ళ సెట్టు అమర్చుకోవచ్చని ఆమె వివరించారు. చిన్నప్పటి నుండే దంతాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బ్రష్ తో పళ్ళు అడ్డదిడ్డంగా రుద్దడం వల్ల తక్కువ కాలంలో పళ్ళు దెబ్బ తింటాయని అందువల్ల బ్రష్ చేసుకుని విధానాన్ని తెలుసుకున్నప్పుడు పళ్ళు ఎక్కువ కాలం దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో దంతాలపట్ల ఆమె అవగాహన కల్పిం చారు. ఉదయం, నిద్రపోయే ముందు బ్రష్ చేసుకోవడం మంచి అలవాటు అని ఇలా చేసినప్పుడు పళ్ళ మధ్యలో మిగులు ఆహార పదార్థాలు పళ్ళ మధ్యలో నుంచి తొలగిపోతాయని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సుమారు 60 మందికి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి వారి దంత సందేహాలను తొలగించడంతో పాటు దంతాల పట్ల అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరం ముగింపులో ఎస్బిఐ మేనేజర్ జి సత్య నారాయణకు దంత వైద్యులు భవాని పుష్ప గుచ్చాలు అందించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బందితో పాటు కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ కార్యాలయాల సిబ్బంది స్మైల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పి.ఆర్. ఓ. షేక్ హుమాయున్ దంత వైద్య సహాయకురాలు భాను పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు కి వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆత్మకూరులో రెండేళ్లకు పైగా మునిసిపల్ కమిషనర్ గా పనిచేసి ప్రజాభిమానం పొందిన. ప్రస్తుతం శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ముప్పాళ్ల రమేష్ బాబు కి వీడ్కోలు సభ ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోపారపు వెంకట రమణమ్మ, కమిషనర్ మల్లి నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్లు డాక్టర్ కె వి శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్,కౌన్సిలర్లు,నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జొన్నవాడలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: అంగనవాడీ సెంటర్ లో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగనవాడీ కార్యకర్త మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు ఒకటో తేది నుంచి ఏడో తేది వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం పరిపాటిగా వస్తోందన్నారు. అందులో భాగంగా అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి గర్భవతిగా వున్న సమయంలో బలమైన పోషకాహారం తీసుకోవాలన్నారు. ఆకు కూరలు, పళ్ళు, పాలు, గుడ్లు, చేపలు, వేరుశనగ వుండలు, నువ్వులు, మొలకెత్తిన విత్తనాలను తినడం ద్వారా పాలు సమృద్ధిగా వుంటాయని అన్నారు. తల్లి పాలు తాగడం ద్వారా బిడ్డ ఆరోగ్యవంతంగా వుంటారని అన్నారు. అలాగే తల్లి కూడా రొమ్ము క్యాన్సర్ నుంచి బయటపడే అవకాశాలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు వర్కర్లు పాల్గొన్నారు.

నగరంలో అన్నీ దారుల ప్రజలు దర్గా వైపే..
-జనసంద్రంలా మారిన ప్రాంగణం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నగరంలో అన్నీ దారుల గుండా ప్రజలు తండోప తండా లుగా దర్గామిట్టలోని బారాషహీద్ దర్గా వైపు పయనమయ్యి దర్గాను సంద ర్శిస్తున్నారు. మంగళవా రం ఎటు చూసినా జన సంద్రోహంతో దర్గా ప్రాంగణమంతా కిక్కిరిసింది. మతసామరస్యానికి ప్రతీకమైన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు భక్తులతో పోటెక్కింది. దేశ విదేశాల నుంచి విచ్చేసిన భక్తులు దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకుంటున్నారు. పలువురు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తుల సౌకర్యార్థం హెల్ప్ లైన్ నెంబర్లను, వైద్య సౌకర్య కేంద్రాలను దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టింది. త్రాగునీరు, స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. స్నానపు ఘట్టాల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చెల్లించి, పారిశుద్యం లోపం లేకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అదనపు బలగాలతో నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ను నియంత్రించేలా పోలీసు అధికారులు తగు చర్యలు చేపట్టారు.

ఏపీలో మళ్లీ అధికారంలోకి జగన్ ప్రభుత్వమే

- 175 కు 175 ఖాయం
- క్షేత్రస్థాయి సర్వేలో వెల్లడి
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: రాబోయే సాధారణ ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 175 175 స్థానాలు మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆత్మకూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పేట మండలం సిరికొండ సచివాలయం పరిధిలోని జువ్వలగుంటపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు పూలమాలలో బొకేలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నుంచి నవరత్న పథకాల ద్వారా వారికి వచ్చిన ఆర్థిక సహాయం గురించి బుక్లెట్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 93 సచివాలయాలు ఉండగా ప్రస్తుతం 70వ సచివాలయం పరిధిలో గడపగడప కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు . ప్రభుత్వం ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టి వాలంటీర్లు సచివాలయాల ద్వారా ప్రతి పైసా ప్రజల అకౌంటులకు నేరుగా అందే విధంగా ప్రభుత్వం సర్వ తీసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు సంధాని భాష, చేనేత జోలి శాఖ రాష్ట్ర డైరెక్టర్ ముప్పూరి ఆదిలక్ష్మి , తహశీల్దారు రమణయ్య, ఎంపీడీవో ఎం భాస్కర్, ఇరిగేషన్ , హౌసింగ్,అధికారులు, సర్పంచ్ వెంకట కృష్ణయ్య వెంకటరెడ్డి రంగారెడ్డి నాయకులు మాల్యాద్రి నాయుడు, రమణయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీ షబ్బీర్ భాష, జిలాని భాష , రవీంద్రారెడ్డి, గంగిరెడ్డి, యారం కొండయ్య, శ్రీకాలను ఎంపీటీసీ, భర్త రమణయ్య, వైసిపి ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు ఆనంద రెడ్డి సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ అధ్యక్షులు నాగులపాటి ప్రతాపరెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

యానాది శెట్టిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి

విశాలాంధ్ర - కావలి : మాజీ మున్సిపల్ చైర్మ న్ గ్రంధి యానాది శెట్టి ని, వారి కుటుంబ స భ్యు లను అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటం రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సతీమణి శివప్రియ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల యానాది శెట్టి భార్య కాలం చేయడంతో యానాది శెట్టి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని తెలిపారు. యానాది శెట్టి కుమార్తె మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్యను ఆమె పరామర్శించింది. అనారోగ్య కారణా ల దృష్ట్యా విష్ణువర్ధన్ రెడ్డి రాలేకపోతున్నారు అని వివరించారు.

మున్సిపల్ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర - కావలి : విధులను వదిలి మున్సిపల్ కార్మికులు మంగళవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సిఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటీయు అనుబంధ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నుండి ప్రదర్శనగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ప్రధాన గేటు వద్ద బైఠాయించి కార్మికులు ఆందోళన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె పెంచల నరసయ్య, సిఐటీయు నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్ కే రెహనా బేగం పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకుండా మోసం చేశారని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. కార్మికులు కరోనా కష్టకాలంలో వారి ప్రాణాలను కూడా పణంగా పెట్టి పారిశుద్ధ్య పనులు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడారని, ఇలాంటి కార్మికులను మన ముఖ్యమంత్రి చిన్న చూపు చూడడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. డైలీ కార్మికుల గా పనిచేస్తున్న కార్మికులకు నెలకి రూ.8000 ఇచ్చి పనులు చేస్తున్నారని, ఈ ప్రభుత్వానికి ఇది న్యాయమా? అని వారు ప్రశ్నించారు. క్లాప్ డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకి నెలకి రూ.10,000 ఇచ్చి వారి చేత పనులు చేయించడం చాలా దుర్మార్గమని అన్నారు. అంతేకాకుండా కార్మికులకు ఇచ్చే పనిముట్లు, గ్లౌజులు, కొబ్బరి నూనెలు, సబ్బులు, యూనిఫామ్ కూడా ఇవ్వకుండా పనులు చేయించడం ఈ ప్రభుత్వానికే చెల్లుతుందని, కార్మికుల పొట్ట కొట్టిన ఏ ప్రభుత్వాలు కూడా మనుగడ సాగించలేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీతో పాటు క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం ఇవ్వాలని, డైలీ కార్మికులను అవుట్సోర్సింగ్ లో చేర్చాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పట్టణాల విస్తరణ మేరకు తగినంత మంది కార్మికులను నియమించాలని, కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు తో పాటు ఇతర వస్తువులను వెంటనే ఇవ్వాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పెన్షన్ విధానం అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించకుంటే ఈనెల 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు పి పెంచలయ్య, జి.మధుసూదన్ రావు యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, మహిళా కార్మికులు పి చిన్నమ్మ, అనిత, జ్యోతి, రాజేశ్వరి, రాగమ్మ, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించిన ఘనత టిడిపిదే: సోమిరెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు: ఆఫ్రో ఆసియా క్రీడలను ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించి తొంబై ఆరు దేశాలు పాల్గొనే విధంగా చేసిన ఘనత టిడిపికి దక్కుతుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. నేల టూరు పాలెం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో తీర ప్రాంత మత్స్యకారుల క్రికెట్ టోర్నమెంటును నిర్వ హించారు. ముగింపు సభలో ఆయన మాట్లా డుతూ తమ ప్రభుత్వం హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆసియా క్రీడలు నిర్వహించిందన్నారు. తాను సీఎంతోపై మంత్రిగా అప్పట్లో పనిచేశానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఆరుగురు యువతని గ్రూపులుగా చేయించి ఆ గ్రూపు అభివృద్ధి కోసం ఒక్కొక్క గ్రూపున కు నాలుగు లక్షల రూపాయలు ఇచ్చా మన్నారు. ప్రతి గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేసి యువత ఆదర్శప్రాయంగా ఉండేవిధంగా చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతి చిన్న విషయానికి తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెట్టడం విచారకర మన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లోని తమ నాయకులు కార్యకర్తలు పట్ల పోలీసులు, అధికా రులు దురుసుగా ప్రవర్తించడం విచారకర మన్నా రు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన నాలుగు టీమ్‌లకు తాను స్వయంగా క్రికెట్ కిట్లను అంద జేస్తానని హామీ ఇచ్చారు. అనం తరం ఈ టోర్న మెంట్లో మొదటి బహుమతి గా ఇందుకూరుపేట మండలం మైపాడు టీబీ జట్టుకు దక్కింది. రెండవ బహుమతిగా నేలటూ రు పాలెం జట్టుకు దక్కింది. మూడవ బహుమతి అల్లూరు మండలం కుర్రు జట్టుకు దక్కింది. నాలుగో బహుమతి ఇందుకూరు పేట మండలం కృష్ణాపురం జట్టుకు దక్కిందని నిర్వాహకులు వాయిల జనార్ధన్, సురేష్, జగన్నాథం తెలిపారు. గెలుపొందిన వారికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి మల్లికార్జున యాదవ్, నాయకులు ఏ కొల్లు కోదండ రామయ్య, ఆలూరు విష్ణువర్ధన్ రావు, రామ్మోహన్ రెడ్డి, శోభన్, అలిముత్తు, దీనయ్య పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ వైద్య సేవలు అభినందనీయం: ఎస్‌పీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బారాషహీద్ దర్గా రొట్టెల పండు గకు విచ్చేసిన భక్తులకు వైద్య సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ వైద్య సేవలు అభినంద నీయమని ఎస్‌పీ డాక్టరు పి.తిరు మలే శ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాలుగవ రోజు వైద్యసేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ ఉచిత వైద్య శిబిరంను సందర్శించిన ఎస్‌పీ బిపి పరిశీలించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి పగలు, రాత్రి వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులు ఇవ్వడం అభినదనీయమని కొనియా డారు. అక్కడ వైద్య సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ వాలంటీరులు, పీఎంపీ, ఆర్ఎంపి నాయకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్‌పీ హైమవతి పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండల పరిధిలోని కడనూతల అల్లి చల

బంగారు పాలెం గ్రామాలలో మంగళ వారం మహి ళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వ హిం చారు. కార్యక్రమంలో భాగంగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధి లోని గర్భవతులు, బాలింత లకు తల్లిపాలపై అవగాహన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపితే వ్యాధి నిరోధక శక్తి పెరుగు తుందని బిడ్డ ఎదుగుదలకు తోడ్పాటు నిస్తుందని ప్రతి తల్లి ఎనిమిది నుండి పదిసార్లు ఆరునెలల పాటు బిడ్డకు తప్పకుండా తల్లి పాలు పట్టించాలన్నారు . మండలంలోని అన్ని అంగనవాడీ కేంద్రాలలో ఈ నెల 1వ తేదీ నుండి వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ విస్తరణాధికారులు కోటేశ్వరి, సుభాషిని మహిళా సంరక్షణ కార్యదర్శులు అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కాకర్ల ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర- నెల్లూరు: కొండా పురం మండలం ఇస్కదామెర్ల పంచాయ తీలోని పొట్టిపల్లి యానాది పాలా నికి చెందిన చౌ టు రి మాలకొం డ య్య ఇటీవ ల కిడ్నీ సమస్యతో మరణిం చారు. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకుడు గద్దే మాధవరావు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కాకర్ల సురేష్ తక్షణమే స్పందించి కాకర్ల ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పొట్టిపల్లి టీడీపీ యువ నాయకుడు గద్దే మాధవరావు, గుంటుపల్లి రమణయ్య, కోటా మాల్యాద్రి, కలిసెట్టి తిరుపతయ్య, మొదేపల్లి శ్రీకాంత్, చేబ్రోలు వినయ్ కుమార్, గ్రామస్థులు గుంటుపల్లి మాల కొండయ్య,కొత్తపల్లి నాగేశ్వరరావు భాసం నరసింహ, మారుపాకుల మహేష్, వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ శాంతినగర్ లోని ఎంపిపిఎస్ గిరిజన పాఠ శా లలో చదువుతున్న బాల బాలికలకు 100 మందికి సహారా ఎడ్యుకే షనల్ రూరల్ డెవలప్ మెం ట్ సొసైటీ ఆధ్వర్యం లో మధ్యా హ్నం భోజ నం పథకానికి, ప్లేట్లునో ట్స్ బుక్కులు పెన్నాలు పెన్సిల్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం దిలీప్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అన్ని సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలు యూనిఫారాలు, షూలు, బ్యాగులు, పుస్త కాలు, మధ్యాహ్న భోజనం, పౌష్టిక ఆహారం ప్రభుత్వం సరఫరా చేస్తోం దన్నారు. ప్రతి పేదవాడు బాగా చదువుకునే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ చదువుకొని అభివృద్ధి చెందాలన్నారు. తల్లి దండ్రులు బిడ్డలను తప్పకుండా ప్రతి రోజు బడికి పంపించాలని, వారిని తీర్చిదిద్దాల్సిన కృషి మీరు చేయా లన్నారు. సొసైటీ అధ్యక్షులు ఎస్దాని భాష మాట్లాడుతూ తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలలో నిరుపేదల పిల్లల కోసం ఎంతో కృషి చేసి వాళ్లకి విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కార్యక్రమానికి దాతల సహకారాలతో ఈ కార్యక్ర మానికి సహాయం చేసిన సీనయ్యకి నరసయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పఠాన్, రహమతుల్లా ఖాన్, దాత నరసయ్య పాఠశాల ప్రధానో పాధ్యాయులు, బివి ప్రసాద్ రావు ఉపాధ్యాయులు ఇంతియాజ్ అహ్మద్, ఎస్ పద్మావతి సిహెచ్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

జనన ధ్రువీకరణ పత్రాల కోసం లంచం డిమాండ్

వీఆర్‌వోను పట్టుకున్న ఏసీబీ అధికారులు

నెల్లూరు బ్యూరో-నెల్లూరు: జిల్లా ఆత్మకూరు మండలం దేపూరు విఆర్‌ఓ మాల్యాద్రిని లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రావెళ్ల వెంకటేశ్వర్లు అనే రైతు నుండి తన ఇద్దరి కుమారుల బర్త్ సర్టిఫికెట్ కోసం లంచం తీసుకుంటూ ఉండగా ముంద స్తుగా వేసుకున్న పథకం ప్రకారం పట్టణంలోని ఓ బ్యాంకు సమీపంలో పదివేల రూపా య ల లంచం ఇస్తూ ఉండ గా వీఆర్వో మాల్యాద్రిని ఏసీబీ డిఎస్‌పి మోహన్, సిఐ ఆంజనేయులు రెడ్డి వారి బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నారు. ఈ సందర్భంగా రైతు వెంకటేశులు మా ట్లాడుతూ తనను తమ గ్రామ విఆర్‌ఓ మా ల్యా ద్రి నానా ఇబ్బంది గురి చేస్తున్నాడని ప్రతి పనికి లంచం అడుగుతుంటాడని ఇదే క్రమంలో తన ఇద్దరు పిల్లల జనన ధ్రువీ కరణ పత్రం మంజూ రు కోసం 15 వేల రూపాయలు లం చం అడ గగా అంత స్తోమత తన దగ్గర లేక ఏసీబీ అధికా రులను ఆశ్ర యిం చినట్లు వారి సహకారంతో వీఆర్‌వో కు పది వేల రూపాయలు డబ్బులు ఆత్మకూ రు పట్టణంలో అందజే స్తుండగా అతడిని పట్టించినట్లు రైతు తెలి పా డు.

రైతులకు అండగా రైతు భరోసా కేంద్రాలు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైతుల సంక్షేమం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార , మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం బత్తులపల్లిలో రూ.21.80 లక్షలతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని, అనంతరం నేదురుపల్లిలో రూ .21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ .40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.30 లక్షల తో నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. రైతులకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి తీసుకు వస్తున్న సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నా యన్నా రు. ఎన్నికలలో వాగ్దానం చేసిన మేరకు గ్రామ సచివా లయ వ్యవస్థను తీసుకువచ్చారని దానికి అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలు విలేజ్ హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేశారని అంతేకాకుండా వాటికి శాశ్వత భవనాలు , మౌలిక వసతులు కల్పించి పూర్తిస్థాయి సిబ్బందిని కూడా నియ మించారన్నారు. రైతాంగం సమస్యలు, సూచనలు తెలుపు కోవ దానికి ఒక కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతో రైతుల కోసం రైతు భరోసా కేంద్రా లను ప్రభుత్వం ఏర్పాటు చేసిం దన్నారు .రైతు భరోసా కేంద్రాల ఆవశ్యకతను ,ఉపయో గాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పి. ఎం. కిసాన్ పథకం కింద భవనాల నిర్మాణానికి సహకరిస్తున్నదన్నారు సర్వేపల్లి నియోజక వర్గం లో నిమ్మ రైతులు బోర్లు అడుగంటి ఇ బ్బందులు పడుతున్నామని చిన్న, సన్నకారు రైతులు ప్రభు త్వం దృష్టి తీసుకు రావడంతో నియోజకవర్గంలో 500 బోర్లు ఉచితంగా మంజూరు చేశామ ని, బోర్లు వేయడమే కాకుండా వాటికి మీటర్లు, విద్యుత్ సరఫరా కూడా కల్పిస్తు న్నామన్నారు. 6 మిషన్లు ఏర్పాటు చేసి వేగంగా బోర్లు వేయి స్తున్నా మన్నారు. నియోజక వర్గంలో 1200 మంది బోర్లు కావాలని రిజిస్టర్ చేసుకున్నారని ,బోర్ వెయ్యటానికి అవకాశం ఉందని జియాలజిస్ట్ రిపోర్ట్ ఆధారంగా వారంద రికీ కొద్ది రోజులలో బోర్లు మంజూరు చేసి బోర్లు వేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. గతంలో డ్రిప్ ఇరిగేషన్ కు జిల్లాలో 50 శాతం సబ్సిడీ మాత్రమే ఉండే దని, తాను మంత్రి అయిన తర్వాత రాయలసీమకు మాదిరిగా 70 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ జిల్లా రైతులకు అందజే స్తున్నా మన్నారు. గత ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కు పెట్టిన బకా యిలు రూ.980 కోట్లు చెల్లించామన్నారు.తాను మంత్రి అయిన తర్వాత కంపెనీ లతో చర్చించి రూ .2070 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ రైతులకు అందించాలని మొదటి సంతకం చేశానన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రాబో యే మూడు నెలలలో అనుభవదారులైన రైతులందరికీ పట్టాలు ఇప్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్, మైక్రో ఇరిగేషన్ పీడి శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి వెంకట సుబ్బారెడ్డి, వ్యవసా య శాఖ ఏడి శివ నాయక్, ఎంపీడీవో నగేష్ కుమా రి, తహశీల్దార్ వీర వసంత కుమార్, జడ్పిటిసి నిర్మలమ్మ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొట్టెల పండుగ దృశ్యమాలిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రొట్టెల పండుగలో 4వరోజు సాయంత్రం మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. చల్లని గాలులు.. చిరు జల్లులు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వర్ణాల చెరువులో భక్తులు రొట్టెలు మార్చుకున్నారు.

టిడ్కో గృహాలకోసం దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎపి టిడ్కో (జి+3) గృహ సము దాయంలలోని వెంకటేశ్వర పురం, అల్లీపురం, అక్కచెరువు పాడు, కల్లూరు పల్లి ప్రాంతాలలో గతంలో 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగుల గృహాలు కేటాయిస్తామని లబ్దిదారులలో కొంతమంది రిజిస్ట్రేషన్ కు ముందుకు రాక గృహాలు తీసుకునేందుకు అయిష్టత చూపుతున్నారన్నారు. అయిష్టత చూపిన లబ్దిదారులకు కేటాయింపును రద్దుపరచి, సదరు లబ్దిదారుల స్థానంలో కొత్త లబ్దిదారులను ఎంపిక చేసుకు నేందుకు కేటాయింపునకు సంబంధించిన సమాన ప్రక్రియ పద్ధతిని ప్రభుత్వము 5.07.2023 తేదీ జి.ఓ. ఆర్.టి.నెం.429 లో తెలిపారన్నారు. ఈ కేటాయింపు రద్దు చేసి 365చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు కేటా యించేందుకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. గృహ తరగతి 365 చదరపు అడుగులు ముందస్తుగా లబ్దిదారులు రూ. 25,000 చెల్లించాలని, బ్యాంకు ద్వారా రూ. 3,15,000 లోను మంజూరు చేస్తారన్నారు. లబ్దిదారులు స్వంతంగా కట్టు కునేందుకు అనుమతించిన వాయిదాలు, లబ్దిదారుడు బ్యాంకు లోనుకు వెళ్లకుండా రూ.3,15,000 లను నాలుగు సమాన వాయిదాలలో చెల్లించ వచ్చునని తెలిపారు. గృహ తరగతి 430 చదరపు అడుగులకు ముందస్తుగా లబ్దిదారులు రూ. 50,000 చెల్లించాలన్నారు. బ్యాంకు ద్వారా రూ.3,65,000 రుణం చెల్లిస్తారన్నారు. లబ్దిదారులు స్వంతంగా కట్టుకు నేందుకు అనుమతించిన వాయిదాలు లబ్ది దారుడు బ్యాంకు లోనుకు వెళ్లకుండా రూ.3,65,000 నాలుగు సమాన వాయి దా లలో చెల్లించవచ్చని తెలిపారు. సొంత ఇంటి కలను నెం వేర్చు కునేందుకు ఔత్సాహం కలిగిన వారు నెల్లూరు నగర పాలక పరిధిలో నివాసం ఉండి, తెల్లరేషన్ కార్డు కలిగిన వారు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో నమూనా దరఖా స్తును పూర్తి చేసి, దరఖాస్తుతో పాటు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పాన్ కార్డు జెరాక్స్ కాపీలతో దరఖాస్తును 10.08.2023 తేదీ లోపు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సమర్పించి తిరిగి రసీదును పొందాలని నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు.

పేపర్ క్రాఫ్ట్ పోటీలకు విశేష స్పందన

- 500కు పైగా విద్యార్థుల నుంచి వచ్చిన కాగితపు కళాఖండాలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కాగితపు దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, పేపర్ మర్చంటు వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీశ్రీ ఏజెన్సీస్ - నెల్లూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పేపర్ క్రాఫ్ట్ పోటీలకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు 500కు పైగా విద్యార్థుల నుంచి కాగితపు కళాఖండాలు అందాయని, వీరిలో విజేతలను ఎంపిక చేసిత్వరలో ప్రత్యేక కార్యక్ర మాన్ని నిర్వహించి, 20 మందికి బహుమతులు అంద జేయ నున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 1న పేపర్ దేని పురస్కరించుకుని కలెక్టర్ హరి నారాయణ్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికా స్ మర్మత్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితం లో భాగమైన కాగితం అనేక రూపాల్లో ఎంతో ప్రయోజ నకరంగా ఉందని వారు పేర్కొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ఇంటింటికీ అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం, తెగచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణ అదేశాల మేరకు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రుద్రాక్షుల కౌసల్యమ్మ, నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి ఈగా విజయమ్మ ఆధ్వర్యంలో టీడిపి ప్రకటించిన భవిష్య త్తుకు గ్యారెంటీలో భాగంగా సంక్షేమ పథకాల ద్వారా కుటుంబానికి ఏ డాదికి 1,22,000 అందబోతోందన్నారు. తెగచర్ల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అవగాహన నిర్వహించారు. చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన భవిష్యత్తుకి గ్యారెంటి టీడీపీ అధికారం లోకొచ్చిన తరువాత ప్రవేశ పెట్టబోయే ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మంది పిల్లలకు ఏడాదికి 15 వేల రూపాయలు, మహిళల అందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, యువగళం ద్వారా ప్రతి నిరుద్యోగికి 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి, అన్నదాతకి ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం, ఇంటి ఇంటికి సురక్షిత మంచి నీటి పథకం తదితర పథకాల గురించి రాపూరు మండ లం టిడిపి మండల అధ్యక్షులు దందోలు వెంకటే శ్వర్లు రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వు ల శివ రామకృష్ణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యనిర్వహణ కార్య దర్శి పచ్చిగర్ల రత్నయ్య,మండల ఉ పాధ్యక్షులు షేక్ ఖాజా మొహిద్దీన్, తెగచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈగ సాంబశివారెడ్డి, రైతు ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఏ.ఎం.సి కండే రమణయ్య, గోనుపల్లి టిడిపి నాయకులు ఈగ రాజారె డ్డి, అనుముల శెట్టి మహేంద్ర, జి. వెంకటే శ్వర్లు నాయుడు, బండి కృష్ణారెడ్డి, గుంజి దామో దర్, వడ్లపల్లి శివయ్య, పరం ధామ రెడ్డి, సాయి, సింహాద్రి, నియోజకవర్గ మహిళ నాయ కురాలు మొగరాల విజ యలక్ష్మి, సామాల ప్రస న్న, పా లూరు పార్వతమ్మ, పెంచలమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు రూరలు నియోజ వర్గం లోని19వ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్ర మాలలో భాగంగా మంగ ళవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు, రూరల్ ఇన్‌చార్జీ ఆదాల ప్రభాక ర్ రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 19వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వంలో ఎంపీ ఆదాలప్రభాకర్ రెడ్డి దృష్టికి రోడ్డు నిర్మాణం ఆవశ్యకతను ఇన్ చార్జీలు, స్థానిక ప్రజలు తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగా రెడ్డి, రాష్ట్ర వైసీపీ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, రాష్ట్ర వైసీపీ యూత్ నాయకులు బట్టేపాటి నరేంద్రరెడ్డి, జిల్లా వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రయాన్- 3 ప్రయోగంలో కీలకమైన తొలి మైలురాయిని ఇస్రో



విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: చంద్రయా న్- 3 ప్రయోగంలో కీలక మైన తొలి మైలురాయిని దాటింది ఇస్రో.. భూ స్థిర కక్ష్యలో పరిభ్ర మిస్తున్న ప్రొపల్షన్ మాడ్యూల్ ను చంద్రుని వైపు గత అర్ధరాత్రి విజ యవంతంగా మళ్లిం చింది. ప్రస్తుతం చంద్రయాన్ - 3 ప్రొపల్షన్ మాడ్యూ ల్ చంద్రుని వైపు దూసుకెళ్తుంది. గత నెల 14వ తేదీనా నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి చంద్రయాన్-3 ని ఇస్రో ప్రయోగించిన విషయం తెలిసింది. ప్రయోగం అనం తరం రాకెట్ నుండి వేరుపడిన చంద్రయాన్ ప్రొపల్షన్ మాడ్యూల్ భూ స్థిర కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉండింది. గత అర్ధరాత్రి వరకూ భూమి చుట్టూ 5 సార్లు మాడ్యూల్ తిరిగింది. 5వ దఫా పరిభ్రమణ పూర్తయిన వెంటనే సోమవారం అర్ధరాత్రి ఇస్రో శాస్త్రవేత్తలు మాడ్యూల్ లోని ఇంధనాన్ని మండించి భ్రమణ దిశను మార్చారు. చంద్రుని వైపు మళ్లించారు. ఈ ప్రయాణం ఈనెల 5వ తేదీ వరకూ సాగి అదే రోజు చంద్రయాన్ మాడ్యూల్ చంద్రు ని కక్ష్యలోని ప్రవేశి స్తుంది. చంద్రుని కక్ష్యలోకి ప్రవేశించిన తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు మాడ్యూల్ కక్ష్యను 6 దఫాలుగా తగ్గిస్తూ వస్తారు. అలా తగ్గిస్తూ రాగా చంద్రయాన్ మాడ్యూల్ చంద్రుని ఉపరి తలానికి అతి దగ్గరగా వెళ్తుంది. తర్వాత ఈనెల 23వ తేదీన మాడ్యూ ల్ ను చంద్రునిపై ల్యాండింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం: మంత్రి

విశాలాంధ్ర- నెల్లూరు: గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇచ్చి న హామీ లన్నింటిని నెరవేర్చామని రాష్ట్ర వ్యవసాయ, సహ కార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తుకూరు మండ లంలోని తాళ్లపూడి లో గల పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి ఫామ్ హౌస్ లో మండలంలోని అన్ని పంచాయతీల నాయకులతో ను , మండల స్థాయి అధికా రులతోనూ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా, అనేక సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి దానిని నెరవేర్చా మన్నారు. మత్స్య కార్యతర ప్యాకేజీ మంజూరు చేయించి పంపిణీ చేశామన్నారు. మత్స్యకారులకు అవసరమైన ఫిషింగ్ హార్బర్‌ను కూడా మంజూరు చేయించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడమే కాకుండా త్వరలో నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష కార్యక్రమాల్లో భాగంగా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించడమే కాకుండా వాటిని కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా పనులు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, అన్ని పంచాయతీల నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రానికి బియ్యం వితరణ

విశాలాంధ్ర- బిట్రగుంట: కావలి ఉషా నర్సంగ్ హోమ్ డాక్టర్ సతీష్ బోగోలు మం దలం భవాని ఎడ్యు కేషనల్ సొసైటీ ఆద రణ కేంద్రానికి 10 కట్టలు బియ్యం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ గత 8 నెలల కాలం నుండి డాక్టర్ సతీష్ ఇచ్చిన హామీ ప్రకారం ప్రతీ నెల అడగ కుండానే అనాథ పిల్లల కోసం బియ్యం పంపుతున్న డాక్టర్ సేవలు ప్రశంస నీయమన్నారు.

భారత ప్రభుత్వ పథకాలపై అవగాహన ఎగ్జిబిషన్ ప్రారంభం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చంద్రయాన్ - 3 సెల్ఫీ కౌంటర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రొట్టెల పండుగ నేపథ్యాన్ని పురస్కరించుకుని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం నెల్లూరు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ పథకాల ప్రచార కార్యక్రమాలను నెల్లూరులోని పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 1, 2 తేదీల్లో నెల్లూరు టౌన్ హాల్ ప్రాంగణంలో ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ డాక్టరు ఉషాకిరణ్, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు మాడభూషి శ్రీధర్, భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయిసూరి తదితరులు ప్రారంభిం చారు. తొలి రోజు ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యంగా ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చంద్రయాన్ - 3 సెల్ఫీ కౌంటర్ సందర్శకులను విశేషంగా ఆకట్టు కుంటోంది. స్వచ్ఛభారత్, బేటీ బచావ్ బేటీ పడావ్ మొదలుకుని ముద్ర లోన్స్, ఉజ్వల యోజన వంటి వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాల ఉన్నతిని ఈ ఎగ్జిబిషన్ కళ్లకు కట్టింది. జి.ఎస్.టి. అసిస్టెంట్ కమిషనర్ డా. ఉషాకిరణ్ మాట్లాడుతూ, చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమా చార ప్రసార మంత్రిత్వ శాఖ వారికి అభినందనలు తెలిపారు. పేదలంతా అభివృద్ధి చెందినప్పుడు భారత దేశం నిజమైన అభివృద్ధి సాధించగలదన్న ఆమె, సేవా భావంతో యువతరం పని చేయాలని సూచించారు. ఆర్థికంగా భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్న ఆమె, ప్రజలందరూ ఇందులో భాగస్వాములు అయినప్పుడు ఆర్థికాభివృద్ధి ప్రయో జనం పరిపూర్ణంగా అందుతుందని తెలిపారు. ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషలో ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ పథకాల వివరాలు అర్థమయ్యే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వారికి అభినందనలు తెలిపారు. ఈ విధంగా ప్రజలందరికీ అర్థమయ్యే భాషలో సమాచారాన్ని చేరవేయటం ద్వారా వారు ఆయా పథకాల గురించి తెలుసుకుని లబ్ధిపొందటం సులభమవు

తుందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడుతూ భారత ప్రభుత్వ పథకాల ప్రధాన లక్ష్యం ప్రజా సంక్షేమమే అని తెలిపారు. ఈ పథకాల గురించి ప్రజలంతా తెలుసుకుని లబ్ధి పొందాలన్న ఆశయంతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తరుపున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి పూర్తి అవగాహన పెంచుకోవటం ద్వారా వాటిని పొందటం సులభ మవుతుందన్న ఆయన, ముఖ్యంగా యువత వీటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని పొందేందుకు సాటి వారికి సాయం చేయాలని సూచించారు. ఇటీవల సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన పెయింటింగ్, వ్యాస రచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సురేష్, డా.మల్లెల రామయ్య నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజా శామిలి పాల్గొన్నారు.

వర్ల రామయ్యకు టిడిపి నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :కందుకూరు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , పొలిట్ బ్యూరో సభ్యు లు వర్ల రామయ్య జన్మదినోత్సవం సంద ర్భం గా విజయవాడ నగరంలోని యుగంధ ర్ నగర్‌లో వారి ఇంటి వద్ద కలిసి శాలువాతో సత్కరించి బొకే అందిం చారు. అనంతరం నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కందుకూరు నియోజక వర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర పాల్గొన్నారు.

పిడూరులో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం పిడూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఐసిడిఎస్

సూపరువైజర్ రవణమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామంలో బ్యానర్ చేత పట్టి ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఐసిడిఎస్ సూపరు వైజర్ స్థానిక మీడియాతో మాట్లా డుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా శిశు సంక్షేమ శాఖ పీడీ సుచనాలతో వెంకటా చలం ప్రాజెక్ట్ సిడిపిఓ విజయ లక్ష్మి సలహా మేరకు ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు మండలంలో నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల విశిష్టత గురించి గర్భవతులు బాలింతలకు వివరిస్తామని తెలిపారు. బిడ్డలకు ముర్రు పాలు తాగించాలని ఈ పాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచి భవిష్యత్తులో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వడం ఒక గొప్పవరం అని అన్నారు. ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించా రు. అనంతపురం పిడూరు గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ పవిత్ర, విఆర్వో సీనమ్మ, అంగన్వాడి కార్యకర్త విజయ, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

బారాషాహీద్ దర్గాతో 15 సంవత్సరాల అనుబంధం

- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బారాషా హీద్ దర్గాలో రొట్టెల పండుగ సందర్భంగా కుటుంబ సమేతంగా బారా షహీదులకు దర్శించుకొని, రొట్టెను పట్టుకున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అధికార పార్టీ శాసన సభ్యుడిగా బారాషహీద్ దర్గా అభివృద్ధికి ఈద్గా అభివృద్ధికి నా శక్తికి మించి కృషి చేశానని తెలిపారు. బారాషహీద్ దర్గా అభివృద్ధికి తొలి పునాది రాయి వేసింది ఆనం వివేకానందరెడ్డి అని, బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం ఈ జిల్లావాసిగా, కేంద్ర మంత్రిగా వెంకయ్య నాయుడు గత టిడిపి ప్రభుత్వ హయాంలో మంత్రిగా నారాయణ, మేయర్ అబ్దుల్ అజీజ్, ప్రస్తుత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి వారి వంతు దర్గా అభివృద్ధికి కృషి చేశా రన్నారు. ఇప్పటి వరకు బారా షాహీద్ దర్గాలో 15 కోట్ల రూ పాయల పనులకుగాను 3 కోట్ల రూపాయల పనులు చేసి, బిల్లులురాక పనులు ఆపివేశారన్నారు. వాటిపై నెల్లూ రు పార్ల మెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి బాధ్యత వహించి, మిగతా పనులు పూర్తయ్యేలా చూడా లన్నా రు. బారాషహీద్ దర్గాలో మసీదు నిర్మా ణానికి 7.5 కోట్ల రూపా యలతో టెండర్లు పిలిచి, 3 నెలలు పూర్తవు తున్నా ఇంకా పనులు ప్రారంభం కాలే దన్నారు. బారాషహీద్ దర్గాలో నుడా నిధు లతో ఆనాడు అధికార పార్టీ ఎమ్మెల్యే గా తాను కోటి రూపాయ లతో ముఖద్వారాల కోసం మంజూరు చేయించానని తెలిపారు. 70 శాతం పనులు పూర్తయ్యా యని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి బాధ్యత వహిం చి మిగతా పనులు పూర్తయ్యేలా చూడా లని కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరితో నైనా కలసి పనిచేయడానికి తాను సిద్ధం అని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

3న మనుబోలు పశువుల సంతకు వేలం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు పశువుల సంతకు ఈ నెల 3 వతేదీ మధ్యాహ్నం మూడు గంటలకు వేలం పాటను నిర్వహి స్తున్నమని పంచా యతీ కార్యదర్శి వెంకటరమణ తెలి పారు. మను బోలు లో మంగళ వారం ఆయన మాట్లా డుతూ వేలం పాడే వారు 10వేల రూపాయల ధరావత్తు రుసుంను చెల్లించా లన్నారు. ఈ వేలం పాటను డిఎల్‌పీవో పర్యవేక్షణలో నిర్వహి స్తామన్నారు.